తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08 | గురువారం 06 నవంబర్ 2025
Follow :

# బీసీ బిడ్డను రౌడీ అంటారా?

- బీసీ ఉద్యమ సమయంలో గులాబీ నేతలే చరిత్ర హీనులుగా మిగిలిపోతారు
- అధికారం కోల్పోయినా దొరతనం మీలో ఇంకా నశించలేదు
- జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌ను ఓడించి బీసీల సత్తా ఏంటో చూపిస్తాం
- యూసఫ్ గూడ వెంకటగిరి ఏరియా ప్రచారంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ





**హైదరాబాద్, నవంబర్ 05 (జనంసాక్షి) :** ఒక బీసీ బిడ్డను రౌడీ, గుండాగా చిత్రీకరిస్తున్న బీఆర్ఎస్ నేతలంతా చరిత్రహీనులుగా మిలిగిపోతారని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలంటే దొరలకు ఎప్పుడు చిన్నిచూపే అని ఆమె మండిపడ్డారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని యూసఫ్ గూడ వెంకటగిరిలో బుధవారం ఇంటింటా ప్రచారం మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది సీనియర్లను కాదని జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో ఒక బీసీ బిడ్డ నవీన్ యాదవ్‌ను నిలిపించిందన్నారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ గురువారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. యువ నాయకుడిగా, నిత్యం ప్రజల్లో ఉండే సేవకుడిగా స్థానికంగా గుర్తింపు పొందిన నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ ప్రజలకే కాకుండా, యావత్తు బీసీ సమాజానికి అత్యవసరమని వివరించారు. పోక్సో చట్టం కింద కేసులు ఎదుర్కొంటున్న 420 నేతలు, రౌడీ షీటర్లను గతంలో కేటీఆర్ బీఆర్ఎస్ కండూ కప్పి పార్టీలో చేర్చుకున్నారని గుర్తు చేశారు. అదే గత రెండు సార్లు ఎన్నికల్లో పోటీ చేసి ఓడినా కూడా నియోజకవర్గాన్ని వీడకుండా నవ యువ ఫౌండేషన్ ద్వారా నిత్యం ప్రజల్లో ఉన్న బీసీ బిడ్డ నవీన్ యాదవ్‌ను మాత్రం రౌడీగా చిత్రీకరించేందుకు కేటీఆర్ విశ్వప్రయత్నాలు చేస్తుండం బీసీ సమాజానికి తీరని అవమానం అని సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. నవ యువ ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూన్న నవీన్ యాదవ్ నిత్యం ప్రజల్లోనే ఉన్నారన్నారు. యువతకు పోటీ పరీక్షల కోచింగ్ మొదలుకొని బాలింతలకు సీమంతం, పిల్లలకు అన్నప్రాసన వంటి సేవ కార్యక్రమాల ద్వారా చిన్న వయసులోనే తన పెద్ద మనుసును చాటుకున్నారన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిగా నవీన్ యాదవ్‌కు స్థానికంగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టిందన్నారు. ఇలాంటి మాస్ ఇమేజ్ ఉన్న బీసీ నాయకుడు చట్టసభలకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడు బీసీ సమాజంలో నాయకత్వం తయారవుతుందన్నారు. దీని కోసం ప్రజలు, ముఖ్యంగా బీసీ సమాజం ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3.98 లక్షల మంది ఓటర్లు ఉంటే అందులో లక్షకుపైగా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్నారని గుర్తు చేశారు. ఈ నియోజకవర్గంలో కొత్తగా 15 వేల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. 10 వేల వరకు కొత్త పేర్లను రేషన్‌కార్డుల్లో జోడించామన్నారు. సమాజంలో పేదవాడు గౌరవప్రదంగా జీవించాలన్న ఏకైక లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థికంగా ఎన్ని కష్టాలు ఎదురైనా సరే ఈ సంక్షేమ పథకాలను అమల చేస్తున్నారన్నారు. అందువల్ల జూబ్లీహిల్స్‌ను మరింతగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్టు చెప్పారు.



## చాయ్ చేసిన ఎంపీ మల్లు రవి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కాంగ్రెస్ నేతలు ముమ్మరంగా ప్రచారం చేపడుతున్నారు.గడప గడపకీ తిరిగి కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణ రావు, బోరబండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, యశశ్విని రెడ్డి, బాల్‌రామ్ నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ గత 10యేండ్లుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి జూబ్లీహిల్స్ ప్రజలకు గాలికి వదిలేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారలో వచ్చిన రెండేళ్లలోనే బోరబండ డివిజన్‌లో 200 కోట్ల నిధులతో రోడ్లు,డ్రైనేజి వ్యవస్థను బాగుచేస్తున్నారని తెలియజేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ విజయ్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటీపీ చెప్పినందుకు అకౌంట్‌లో డబ్బులు మాయం

### సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త వహించండి : ఎస్సై కృష్ణదేవ



**ఊర్కొండ నవంబర్ 05, (జనంసాక్షి) :** సైబర్ నేరగాళ్లతో జాగ్రత, ఓటీపీ చెప్పినందుకు అకౌంట్ లో డబ్బులు మాయం అయ్యాయి అని ఎస్సై కృష్ణదేవ తెలిపారు.మండల పరిధిలోని రాచలపల్లి గ్రామానికి చెందిన మాడుగుల బాలరాజు ( 40),09220651884 నంబర్ నుండి గుర్తుతెలియని ఫోన్ చేసి ఎస్బిఐ క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని ఓటీపీ వచ్చింది చెప్పగానే క్రెడిట్ కార్డు నుండి 96,800 రూపాయలు కట్ కావటం జరిగిందని వెంటనే 1930 కి ఫోన్ చేశానని తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్సై కృష్ణదేవ తెలిపారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి చెప్పమంటే చెప్పరాదని, ఈ బ్యాంకు వాళ్లు అయిన ఖాతాదారులకు ఫోన్ చేయాలని సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

## పంచవటిలో పద్మవ్యూహ కార్తీక దీపోత్సవం

### గరుడగంగాలో భక్తుల పుణ్యస్నానాలు
### పద్మవ్యూహంలో భక్తుల లక్ష దీపార్చన

**న్యాల్‌కల్, నవంబర్ 05, (జనం సాక్షి) :** ఉత్సవ పుణ్యక్షేత్రం పంచవటి క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం శుభ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తజనం సూర్యోదయానికి ముందే గరుడ గంగా (మంజీరా నది)లో పుణ్య స్థానాలు చేసి గంగమ్మతల్లికి దీపాలను వెలిగించి, ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఈ మేరకు ఉత్సవ నిర్వాహకులు పంచవటి క్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. న్యాల్ కల్ మండలం, రాఘువాపూర్, తదితర గ్రామాల శివారులోని పంచవటి పుణ్యక్షేత్రంలో కార్తీక పౌర్ణమి పర్వదినం శుభ సందర్భంగా శ్రీ సిద్ధి సరస్వతి దేవస్థానం, పంచవటి క్షేత్రం పీఠాధిపతి శ్రీ కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారునుండి అర్ధరాత్రి వరకు వివిధ రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఈ మేరకు ఉత్సవ భక్తమండలి భక్తుల సౌకర్యార్థం పలు సౌకర్యాలను సిద్ధం చేశారు. స్థానిక హద్దునూర్ పోలీసులు గస్తీ నిర్వహించారు. సూర్యోదయం నుండి అర్ధరాత్రి



వరకు వివిధ రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పంచవటి క్షేత్రం శోభిల్లింది.

లక్ష దీపాలతో భక్తుల కార్తీక దీపోత్సవం

కార్తీక పౌర్ణమి పర్వదినం శుభ సందర్భంగా సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన పలువురు భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి దీపాలను వెలిగించారు. సూర్యోదయానికి ముందే మంజీరా నదిలో.. కార్తీకస్నానాల అనంతరం రుద్రాభిషేకం, రుద్రహెూమం, చండీయాగం, తదితర కార్యక్రమాలను దర్శించుకున్నారు. తరలివచ్చిన భక్తజనం శ్రీసరస్వతీ దేవి, అష్టదశ శక్తిపీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు, శ్రీగంగాదేవి, శ్రీషిరిడి సాయిబాబా, శ్రీసూర్య భగవాన్, మహా శనీశ్వరుడు, తదితర దేవీ, దేవతలను దర్శించుకున్నారు. శ్రీకాశీనాథ్ బాబా, వైదిక రత్నం అయ్యప్ప స్వామీల ఆధ్వర్యంలో గంగానది (మంజీరా నది)లో గంగానదిలో దీపాలను వెలిగించిన అనంతరం పద్మవ్యూహాలో భక్తజనంతో కలిసి లక్ష దీపాలను వెలిగించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాలకు తరలివచ్చిన భక్తజనంతో పంచవటి క్షేత్రం భక్తజనం.



# ఫేక్ ఫోన్ పే యాప్లతో మోసం

## గుర్తించి దేహశుద్ధి చేసిన గ్రామస్తులు



తూప్రాన్ నవంబర్ 5(జనంసాక్షి): ఫేక్ ఫోన్ పే, యాప్‌ల ద్వారా దుకాణదారులను మోసం చేస్తున్న ఇద్దరు వ్యక్తులను స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేసిన ఘటన మనోహరాబాద్ మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో నాలుగు రోడ్ల చౌరస్తా వద్ద చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ కు చెందిన స్వామి, బండ తిమ్మాపూర్ కు చెందిన సాయి అనే ఇద్దరు వ్యక్తులు గత కొన్ని రోజుల నుండి కిరాణా దుకాణంలో సామాగ్రి కొనుగోలు చేసి ఫేక్ ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించి అందుబా టులో ద్విచక్ర వాహనం సిద్ధంగా పెట్టుకొని పారిపోవడం గమనించిన దుకాణదారులు ఈరోజు ఉదయంని పట్టుకుని ఫోన్లు గుంజుకొని దేహశుద్ధి చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత




చిలప్ చేడ్,05 నవంబర్ (జనంసాక్షి) :- సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును బాధితుడికి అందజేత మండలంలోని చండూర్ గ్రామానికి చెందిన సోమ్మ శ్రీకాంత్ తండ్రి మురళి కి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా 1,60000 రూపాయలు మంజూరు కావడతో సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి బాధితుడు సొమ్మ శ్రీకాంత్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు తారా విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9న అవధూత స్వామి ఆరాధన ఉత్సవాలు

నారాయణపేట నవంబర్ 5(జనంసాక్షి):నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 9 నుంచి సద్గురు అవధూత నరసింహా స్వామి వారి ఆరాధన మహోత్సవాలు సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో ఈనెల 9వ తేది ఆదివారం రోజు 134వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మఠం కమిటి ఉపాధ్యక్షులు రామ కృష్ణ కళ్యాణి తెలిపారు.ఈనెల 9వ తేదిన ఉదయం కాకడ హారతి, రుద్రాభిషేకం, పాదపూజ, గోపాల కాల, అఖండ దీప ప్రజ్వలన, మహా అలంకారణ, మధ్యాహ్నం 12గంటలకు పల్లకి సేవా, అనంతరం అన్నదానం నిర్వహిస్తున్నట్లు భక్తులు మహిళలు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈకార్యక్రమం లో యోగి అచ్యుత ఆశ్రమ సాధకులు గోవర్ధన్ శారి మఠం కమిటీ సభ్యులు దేవదత్త డగి సంగనర్సింహులు కిరణ్ లాండ్గే కిరణ్ డగి అర్చకులు రామకృష్ణ పాల్గొన్నారు

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం

నారాయణపేట నవంబర్ 5(జనంసాక్షి): ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగం పెరగడం ద్వారా నేడు క్యాన్సర్ వంటి అతి భయంకరమైన రోగాల బారిన పడుతున్నారు. నిజ జీవితంలో ప్లాస్టిక్ వినియోగం బాగా తగ్గించాలని సంకల్పంతో పతంజలి యోగ సమితి సభ్యులు వివిధ రకాలైన శుభకార్యాలకు వెళ్ళినప్పుడు సొంతంగా స్టీల్ ప్లేట్లు ఇంటి నుండి తీసుకొచ్చి భోజనం చేస్తూ చాలామందికి ఆదర్శంగా ఉంటున్నారు. ప్లాస్టిక్ నివారణ తగ్గిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని ఈ విధంగా ప్రతి ఒక్కరు తమ జీవన విధానంలో ప్లాస్టిక్ వినియోగాన్ని బాగా తగ్గించాలని పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్ గారు తెలియజేశారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య
- రోటర్ క్లబ్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



రాయికోడు, నవంబర్ 5,(జనంసాక్షి): విద్యార్థిని విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ప్రముఖ న్యాయవాది జి అంజయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని సింగితం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంజీరా రోటర్ క్లబ్ సంగారెడ్డి ఆధ్వర్యంలో దాత కమలాకర్ రాజు స్పోర్ట్స్,డ్రెస్ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతినిత్యం పాఠశాలకు వచ్చి చక్కగా చదువుకొని పాఠశాలకు, ఉపాధ్యాయులకు,మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు. సింగితం పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ యెనలేని కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి న్యాయవాదిగా, ఎంపీపీగా, జెడ్పిటిసి గా, ప్రస్తుతం మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా కొనసాగుతున్న నన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మానయ్య, రోటరీ క్లబ్ అధ్యక్షులు కిషన్, సెక్రటరీ అంజయ్య,సదాశివపేట రిటైర్డ్ ఎంఈఓ అంజయ్య, ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్, వేణుగోపాల్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు ఆర్ రాజు, కాంగ్రెస్ మాజీ సర్పంచ్ అంబన్న, ఎండి రఫీక్, వీరేశం, మోహన్, అనిల్, పాండు, జాఫర్, పలువురు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి సందడి

- కార్తీక దీపాలు వెలుగించిన మహిళలు
- జిల్లా వ్యాప్తంగా కిటకిటలాడిన ఆలయాలు



సంగారెడ్డి, నవంబర్ 05(జనంసాక్షి): హరహర మహాదేవ.. శంభో శంకర. ఓం నమశివాయ నినాదాలతో సంగారెడ్డి జిల్లాలోని ఆలయాలలో మార్మోగిపోయింది. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లాలోని ఆలయాలలో సందడి నెలకొంది. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి, సదాశివపేట, ఝరాసంగం, న్యాల్కల్, జోగిపేట్, జహీరాబాద్, నారాయణఖేడ్ తదితర ఆలయాలలోని సేవ క్షేత్రాలలో పరమశివుని దర్శించుకోవడానికి భక్తులు బారు తీరారు. ఆయా ఆలయాలలో మహిళలు కార్తీకదీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో పౌర్ణమికి ప్రత్యేకత ఉంది. పౌర్ణమి రోజున శివాలయాలు వెలుగులతో విరాజిల్లుతాయి. కార్తీక మాసం అంటే భక్తి, నియమాచరణ, ఆచారాల సమ్మేళనం. ఈ మాసంలో ప్రతి రోజు ప్రాముఖ్యత కలిగినదే అయినా, కార్తీక పౌర్ణమి మాత్రం ఆధ్యాత్మిక పరంగా విశిష్ట స్థానం దక్కించుకుంది. ఈ రోజు అటు భక్తికి, ఇటు ప్రకాశానికి ప్రతీకగా నిలుస్తుంది. పౌర్ణమి రాత్రి చందమామ తన పూర్ణ కాంతిని వెదజల్లుతుంటే, భూమిపై శివాలయాలు దీపాలతో దివ్యంగా మిలమిలలాడుతాయి. సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత మహిళలు కుటుంబ సమేతంగా ఆలయాల వద్ద దీపాలు వెలిగించి దేవుని దర్శించుకుంటారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాలకు వచ్చిన భక్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.


# సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే

## చర్యలు తప్పవు : కృష్ణ ఎస్సై నవీద్



కృష్ణ, నవంబర్ 5 (జనంసాక్షి): మండలం, సోషల్ మీడియాలో విద్వేష పూరిత వ్యాఖ్యలు రెచ్చగొట్టే, పోస్టులు పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని కృష్ణ ఎస్సై ఎస్.ఎం నవీద్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకువడం జరుగుతుందని అన్నారు. సామాజిక మాధ్యమాల ఇతర రాజకీయ, పార్టీల మధ్య, కులాల, మతాలు, ప్రాంతాల, మధ్య చిచ్చుపెట్టేలా పోస్టులు పెట్టిన ఇతరులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటమన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలో, ఆడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమంలో షేర్ చేసినట్లయితే చట్టప రమైన చర్యలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమంలో ఇతరులకు అని కలిగించవద్దన్నారు ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం షేర్ చేయడం నేరం పరిగణించబడుతుందన్నారు. ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు చేరు అయితే ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారని తెలిపారు. ఇలాంటి చర్యలకు అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేకంగా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. పోస్టులను ఫార్వర్డ్ చేసిన వారిపై కేసులు నమోదు చేయబడుతున్నాయని పేర్కొన్నారు. కాబట్టి సామాజిక మాధ్యమా లను సమాజానికి మంచిని చ చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని నిబంధ నాలకు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని సూచించారు. విద్యార్థులు, ఉద్యో గులు, సాధారణ పౌరులు సహ ప్రతి ఒక్కరు సోషల్ మీడియాను బాధ్యతయుతంగా విని యోగించుకోవాలని సూచించారు. ఆన్లైన్ వేదికలను జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి సృజనాత్మకంగా సృజనాత్మక చర్చలకు. వాడుకోవాలని కోరారు.

# నూకలతో రేషన్ సన్నబియ్యం పంపిణి



మల్దకల్ నవంబర్ 5 (జనం సాక్షి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని రేషన్ దుకాణాలలో లబ్దిదారులకు అం దజేస్తున్న రేషన్ బియ్యం నాసిరకంగా నూకలతో కూడిన రేషన్ బియ్యం (సన్నబియ్యం)రాలురప్పలతో ఉంటున్నాయి. ప్రభుత్వం ఆర్అండ్ఆర్ వడ్లు కొని బియ్యం ఆడించి ప్రభుత్వానికి అందజేయాల్సిన మిల్లర్లు మరాడించి నూకలుతక్కువ క్వాలిటి ఉన్న బియ్యాన్ని ప్రభుత్వానికి అందిస్తున్నారు. అధికారులు కాసులు కక్కుర్తి పడి ఎలాంటి తనిఖీలు లేకుండా మిల్లర్లు ప్రభుత్వానికి అందజేయాల్సిన బియ్యాన్ని పాస్ చేయిస్తున్నారు. రవి గారు లబ్దిదారులు రేషన్ బియ్యాన్ని ఇంటి దగ్గర రాళ్లు రప్పలు ఉండిన బియ్యాన్ని నూకాలను జల్లెడబట్టి రాళ్లను వేరువేసి బియ్యాన్ని వండుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనం తటికీ కారణం అధికార యంత్రాంగమే అని పలువురు ప్రశ్నిస్తున్నారు.అధికారులు ప్రభుత్వ గోదాములను,రైస్ మిల్లులను, రేషన్ దుకాణాలు తనిఖీ చేయకుండా మామూలు తీసుకొని ఎలాంటి తనిఖీలు చేపట్టడం లేదని ఆ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.కొంతమంది రేషన్ డీలర్లు నూకలు కొనుగోలు చేసి రేషన్ బియ్యంలో కలుపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్ఫోర్స్మెంట్ (సివిల్ సప్లై)అధికారులు రేషన్ దుకాణాలను ప్రతి నెల చేపట్టాల్సి ఉండగా వారు ఏమాత్రం తమకు పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లబ్దిదారులకు నాణ్యమైన బియ్యాన్ని ప్రతినెల పంపిణీ చేసి ప్రతి నెల రేషన్ దుకాణాలను తనిఖీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

- రామనామ స్మరణంతో మారుమోగిన సిరిసనగండ్ల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం
- శివాలయంలో లక్ష దీపోత్సవం
- రాములవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన భక్తులు



**చారకొండ,నవంబర్ 05 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని శ్రీ శిరసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో కార్తీకమాసం పౌర్ణమి పర్వదినం సందర్భంగా బుధవారం ఆలయ చైర్మన్ దేరం రాము శర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు ఆధ్వర్యంలో అర్చకుల సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తులు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని శ్రీ సీతారామ ఆలయంలో బుధవారం నాడు భారీగా భక్తులు ఈ వ్రతాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దేరం లక్ష్మణ్ శర్మ మాట్లాడు తూ...భక్తుల కు కోరిన కోరికలు మరియు అష్ట ఐశ్వర్యాలు సిరిసంపదలు విశేషంగా పుణ్య ఫలితం భక్తులకు అందజేస్తుందని రామాలయ ప్రధాన అర్చకులు దేరం లక్ష్మణ్ శర్మ అన్నారు.ఈరోజు సామూహిక వ్రతాలలో భాగంగా ఉదయం మూలవిరాట్ స్వాములకు పంచామృత అభిషేకము,తులసి నామర్చన, శివాలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, లక్షబిల్వార్చన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు 80 కి పైగా, జరిగినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు దేరం లక్ష్మణ శర్మ తెలిపారు.రాత్రి లక్ష దీపోత్సవం నిర్వహించారు.ఆలయంలో ప్రతి శనివారం భజనలు నిర్వహి స్తామని భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నిరంజన్, అర్చకులు మురళీ శర్మ, అనంతరామ శర్మ, దేరం కోదండరామ శర్మ, ఆనంద్ శర్మ, సీతయ్య శర్మ ఉన్నా రు. ఇట్టి కార్తీకమాసం పౌర్ణమి పర్వదినం సందర్భంగా అన్న ప్రసాద వితరణ దాతలు వద్యవత్ వెంకట్రాం, గోతిక్క, దంపతులు నిర్వహించినట్లు వారు తెలిపారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి ఉత్సవాలు



**మాగనూర్ నవంబర్ 05 (జనంసాక్షి) :** మాగనూర్ మండల కేంద్రంలో నీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బుధవారం కార్తీక్ పౌర్ణమి ఉత్స వాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు అశేషంగా తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా దే వుని దివ్య అనుగ్రహంతో పాటి మీది సంధ్య బలరాం దంపతులు భక్తిశ్రద్ధ లతో అభిషేక పూజ కార్యక్రమం నిర్వహించారు.అలాగే జగదేవి,డాక్టర్ సురేష్ కుమార్ దంపతులు భక్తి భావం అన్నప్రసాద కార్యక్రమం పెద్ద ఎత్తు న ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కిష్టయ్య చారి ,పూజారి రాకేష్ ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ కోశాధికారి కే కృష్ణయ్య కార్యదర్శి భరత్ కుమార్ ,గ్రామ పెద్దలు ఆనంద్ గౌడ్, ముష్టి వెంకటయ్య చెన్నప్ప చాకలి లింగప్ప కడే చూర్ తిమ్మయ్య. సుదర్శన్ రెడ్డి, కోమటి వాబయ్య , దాసరి వాబయ్య, బొంబాయి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి

### భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆదెల్లి రవీందర్



**అమీన్పూర్, నవంబర్ 05 (జనంసాక్షి) :** అమీన్పూర్ పరిధిలో ఎంతో విలువైన ప్రభు త్వ భూములు కబ్జాలకు గురవుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆదెల్లి రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. బీరంగడులో మాట్లాడు తూ అమీన్పూర్ పట్టణ పరిధిలోని సర్వే నంబర్ 630, 993,994, 1000 లలో ఎంతో విలు వైన ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నా యని తెలిపారు. దీనిపై దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన ప్రయోజనం లేదన్నారు. సెలవు రోజులు వచ్చిందంటే అక్రమార్కులు రెచ్చిపో యి ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారన్నారు. రాత్రికి రాత్రి నిర్మాణం చేసి ఉదయానికి రంగులు వేసి ఇంటి నెంబర్ వేస్తున్నారు. అధికారుల అండదండల తో స్థానిక నాయకులు ప్రభుత్వ భూములు కొల్లగొడుతున్నారని విమర్శి ంచారు. సర్వేనెంబర్ 630లో మున్సిపల్ నర్సరీ కోసం కేటాయించిన స్థలాన్ని పూర్తిగా ఆక్రమించినప్పటికీ మున్సిపల్ అధికా రులు స్పందించకపోవడం అనుమా నాలకు తావిస్తుందన్నారు. అమీన్పూర్ పట్టణ పరిధిలో వందల కోట్ల విలువచేసి ప్రభుత్వ భూములు కబ్జాలకు గురై ఉంటా యని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. లేకపోతే భాజపా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## గుండాల శివాలయాన్ని దర్శించుకున్న అదనపు కలెక్టర్ దంపతులు



**వెల్దండ నవంబర్ 05 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని గుం డాల గ్రామంలో గల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి వారి ఆలయాన్ని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ దంపతులు దర్శించుకున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ దంపతులు శ్రీ అంబ రామలి ంగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి, అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు శివకుమార్ శర్మ, సంతోష్, నరహరి, సురేష్ శర్మ, కల్వకుర్తి కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత రెడ్డి, బొల్లంపల్లి ఎంపీటీసీ చల్లా వెంకట్ రెడ్డి , ఆలంపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు కార్తీక శోభ పోటెత్తిన భక్తులు

**ఉర్కొండ నవంబర్ 05, (జనంసాక్షి):** కార్తీక మాసం సందర్భంగా భక్తుల సందడితో మండలంలోని పలు గ్రామాలలో శివాలయాలు కిట కిటలాడాయి,ముఖ్యంగా కార్తీక పౌర్ణమి ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని ఉరుకొండ పేట శ్రీ అభయా ంజనేయ స్వామి దేవాలయనికి చేరుకొని భారీ సంఖ్యలో భక్తులు పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. పుణ్య స్నానాలు, దీపా రాధనలు, ప్రత్యేక పూజలు, వ్రతాలు వంటి కార్యక్రమాలతో ఆలయాలు కళకళలాడయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని గ్రామాల లో కార్తీక మాసం సందర్భంగా పౌర్ణమి నోములు భక్తిశ్రద్ధలతో సత్య నారాయణ స్వామి వ్రతాలు, దీపారాధనలు, పుణ్యస్నానాలు వంటి కార్య ంక్రమాలు ఘనంగా నిర్వహించారు..ఊరుకొండ పేట లోని అభయుడి ఆలయ ప్రాంగణంలోని శివాలయములో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేకంగా ఆలయ ప్రాంగణాల్లో దీపాలు వెలిగించడం, వ్రతాలు ఆచరించడం వంటి కార్యక్రమాల్లో మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## శాకాహారం తినండి ఆరోగ్యంగా ఉండండి

### – ధ్యాన ప్రచార కార్యదర్శి ఆనంద్ ప్రసాద్



**వీపనగండ్ల, నవంబర్ 5 (జనంసాక్షి):** శాఖాహారం తీసుకోవడం ద్వారా, పిరమిడ్ లో ధ్యానం చేయడం వల్ల అనేక లాభాలు పొందుతామని ధ్యాన ప్రచార కార్యదర్శులు ఆనంద్ ప్రసాద్, బంగ్లా ఆంజనేయరెడ్డి అన్నారు. శాఖాహారం ద్వారా జీర్ణ వ్యవస్థ శుద్ధి అవుతుందని పిరమిడ్ ధ్యానం మూడు రెట్ల శక్తిని ఇస్తుందని వారు అన్నారు. మండలంలోని పుల్గర్ చర్ల గ్రామంలో శ్రీజ అశోక్ వర్ధన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో శాఖాహార ర్యాలీ నిర్వహించారు. అనంతరం పిరమిడ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవుడి యొక్క శరీర నిర్మాణం కేవలం శాఖాహారం తీసుకోవడానికి మాత్రమే నిర్మితమై ఉన్నదని అన్నారు. షహకాహారం తినడంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. జీవహింస మహా పాపం, గాంధీజీ మార్గం అహిం సా మార్గం, పత్రీజీ బుద్ధుడు దేవుళ్ళ మార్గం శాఖాహారం అని గ్రామంలో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.శ్రీ చక్ర పిరమిడ్ ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు.పిరమిడ్ లో ధ్యానం చేయడం వల్ల బిపి, షుగర్, గుండె జబ్బులు తగ్గించుకోవచ్చని అన్నారు. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశయంలో ప్రతి గ్రామంలో పిరమిడ్ నిర్మించాలని, శాకాహార ర్యాలీలు నిర్వహించాలని, సామూహిక ధ్యానం చేయించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నరసింహ యాదవ్,రామకృష్ణ,సాయిబాబా, జైపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, తిరుపతయ్య, ప్రవీణ్, రాధా, మహేశ్వరి, సుమతి, చిన్న రాయుడు, వెంకట్ రెడ్డి, స్వప్న, శైలజ, ఈశ్వరమ్మ, జ్ఞానేశ్వరి, వసంత, తిరుపతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## పత్తి మిల్లులు నిరవధికంగా బంద్



**సంగారెడ్డి, నవంబర్ 05 (జనంసాక్షి):** సీసీఐ పత్తి కొను గోలుపై అవలంబి స్తున్న ధోరణిని నిరసిస్తూ రాష్ట్ర మిల్ల ర్స్ అసోసియేషన్ పత్తి మిల్లుల ను,నిరవధిక బందుకు పిలుపునిచ్చాయి. దీంతో నేటి నుంచి పత్తి మిల్లుల్లో కొను గోలులు నిలిచిపోనున్నాయి. ఈ సందర్భంగా రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి మాట్లా డుతూ పత్తి మిల్లులు నిరవధికంగా బందు పిలుపుని వ్వడంతో రైతులు ఇబ్బందులకు గురికావద్ద న్నారు.మునిపల్లి, రాయికొడ్ మండల రైతు సోదరులకు సీసీఐ మిలర్స్ నుండి,ఏదైనా సమాచారం ఉన్న వెంటనే తెలియజేస్తాంమని తెలిపారు.

## తుఫాన్‌కు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ కుమార్



**నారాయణపేట నవంబర్ 5 (జనంసాక్షి):** రాష్ట్రంలో అల్పపీడనంతో భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధి విజయ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాం డ్ చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన పంటలు మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు.మొదట్లో వర్షం కురియక ఆదిలోనే రైతులు దెబ్బతిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తరువాత ఎడ తెరిపి లేని వర్షాలతో పత్తి,కంది పంటలు ఎదగక నష్టపోయారని అన్నారు. కాస్తో కూస్తో చేతికి అందాల్సిన పత్తి,వరి పంటలు తుఫాన్ కారణంగా పూర్తిగా వరదల్లో కొట్టూపోయి నష్టం జరిగిందన్నారు.చేతికి అందాల్సిన సమయంలో రైతులను వర్షం కోలుకోలేని దెబ్బ తీసిందని అన్నారు.పత్తి తడిసిపోయిందని వరి పంట నెలకు ఒరిగిందని వడ్లు వర్షం నీటిలో కొట్టుకు పోయి రైతును నిండా ముంచిందని ఆవేశం వ్యక్తం చేశారు.పెట్టుబడి చేతికి అందక రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.ప్రభుత్వమే తడిసిన పంటను పూర్తి మద్దతు ధరకు కొని ప్రతి రైతుకు నష్ట పరిహారం కింద 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## హరీష్ రావుని కలిసిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ నవంబర్ 05 (జనంసాక్షి) :** మాజీ మంత్రివర్యులు పార్టీ సీనియర్ నాయకులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారి తండ్రి సత్యనా రాయణ కొద్ది రోజుల క్రితం మరణిం చడం జరిగింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హరీష్ రావు గారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శిం చడం జరిగింది. తదనంతరం వారి నాన్న గారి చిత్ర పటానికి ఈరోజు వారి నివాసంలో ఫుడ్ కమిషన్ సభ్యులతో కలిసి పుష్పాంజలి ఘటించడం జరిగిం ది.కార్యక్రమంలో కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి పాల్గొన్నారు.

### మైసిగండి దేవస్థానానికి రూ.25,000 విరాళం:
### కల్వకుర్తి మాజీ జడ్పీటీసీ, డా.ధ్యాప్ విజితా రెడ్డి దంపతులు



**వెల్దండ నవంబర్ 05 (జనంసాక్షి) :** కార్తీక పౌర్ణమి సందర్భంగా కల్వకుర్తి మాజీ మార్కెట్ చైర్మన్ వెల్దండ మాజీ జెడ్పిటిసి దంపతులు డాక్టర్ విజితా రెడ్డి ఆనంద్ రెడ్డి గారు ఈరోజు కడ్తాల్ మండలం మైసిగండి లో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అభిషేక నిర్వహించారు.అనంతరం మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా మైసిగండి దేవాలయానికి తన వంతుగా 25వేల రూపాయలు విరాళం అందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు దంపతులను ఘనంగా శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని సందర్భంగా పురస్కరించుకొని ఈరోజు మైసిగండి మైసమ్మ తల్లి శివాలయం ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకోవడం జరిగిందని అని అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్తీక పౌర్ణానికి వచ్చి దర్శించుకోవడం జరుగు0తుందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా అన్నారు.

### ఉమామహేశ్వర ఆలయంలో కార్తీక పున్నమి పూజలు
### వనభోజనాలు ఏర్పాటు చేసిన కాలని వాసులు



**సంగారెడ్డి, నవంబర్ 05 (జనంసాక్షి):** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం సంగారెడ్డి లోని మంజీరా డ్యాం దగ్గర ఉన్న పురాతన గంగా సహిత ఉమా మహేశ్వర ఆలయంలో పోతిరెడ్డిపల్లి ఆదర్శనగర్ కాలనీ వాసులు అధ్యక్షులు కే. శంకర్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, అన్న పూజ, వన భోజనము సాయంత్రం దీపారాధన కార్యక్రమం మల్లేశం పంతులు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కాలనీవాసులు చంద్రశేఖర్ , రాజ్ కుమార్ , నారాయణ రెడ్డి , జంగం శివకుమార్ , శ్రీనివాస్ టీచర్ , మల్లారెడ్డి , నారా0యణ రెడ్డి , విజయ్ కుమార్ , నరసింహారాజు , రవికిరణ్ , ఏఈ ప్రశాంత్ ,మారుతి , రాములు , మధునా చారి , కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే

### సీజనల్ వ్యాధుల నుండి కాపాడాలని చొక్కన్నపల్లి గ్రామస్తులు

**వెల్దండ నవంబర్ 05 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని చొక్కన్నపల్లి గ్రామంలో వర్షాకాలం రోడ్డుపై నిలిచిన నీరు ప్రజలు రోడ్డుపై నడవలేని దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వాహనదారులు వెళ్లలేని దుస్థితి నెలకొంది. వర్షా కాలం ప్రారంభమైతే చాలు రోడ్లన్నీ చినుకు పడితే చిత్తడిగా మారుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్లపై వర్షపు నీలవడంతో దోమలకు ఆవాసాలుగా మారి సీజనల్ వ్యాధులు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వర్షం నీరు నిల్వ ఉండడం, మురుగు నీరు ఇళ్ల మధ్యలో చేరడంతో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. వర్షాకాలం దోమల నివారణ కు అధికారులు చర్యలు చేపట్టాలని, రోడ్లు, డ్రెయినేజీ నిర్మించేలా చొరవ చూపాలని చొక్కాన్న పల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## దైవదర్శనానికి వెళ్లి వస్తు అనంత లోకాలకు

- కర్ణాటకలో రోడ్డు ప్రమాదం
- ఘటనలో నలుగురు మృతి
- మృతులు జగన్నాథ్ పూర్ గ్రామస్తులు





**నాగల్గిద్ద నవంబర్ 5 (జనంసాక్షి):** కార్తీక పౌర్ణమి పుష్కరించుకొని దైవదర్శనానికి వెళ్లి వస్తు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వివరాల్లోకెళ్తే సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామానికి చెందిన వారు కారులో గానుగాపూర్లోని శ్రీ దత్త దత్తాత్రేయ స్వామి ని దర్శించుకొని తిరిగి వస్తున్న క్రమంలో కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా హల్లిఖేడ్, సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు, వ్యాన్ ఢీకొన్న ఘటనలో నలుగురు నారాయణఖేడ్, మండల్ జగన్నాథ్ పూర్ గ్రామ వాసులు ప్రాణాలు కోల్పోగా,మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వీరంతా గణగాపూర్లోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని తెలుస్తోంది. ఈ అనూహ్య దుర్ఘటనతో తీవ్ర విషాదం నెలకొంది. బొలెరో వాహనం వేగంగా వస్తు కారును ఎదురుగా ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది . కారు పూర్తిగా ధ్వంసం అయింది. మృతులు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన నవీన్ (40), రాచప్ప (45), కాశీనాథ్ (60), నాగరాజు (40) గా గుర్తించారు. హల్లిఖేడ్ పోలీసు అధికారులు ఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాలను వెలికి తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బిరిదర్ ప్రతాప్, ను సమీపంలోని బీదర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చనిపోయిన వారంతా కుటుంబ సభ్యులు, బంధువులే కావడంతో వారి స్వగ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ సంఘటన తెలుసుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సోదరుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి పరిశీలించారు, మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. బీదర్, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిరిదర్ ప్రతాప్, ను పరమర్శించారు.

## అడ్డూ అదుపు లేకుండా దర్జాగా ఇసుక దందా

**రాజాపూర్, నవంబర్ 5(జనంసాక్షి) :** మండల పరిధిలోని దుందుభి వాగు పరివాహక పరిసరాల్లో అడ్డుఅదుపు లేకుండా అక్రమ ఇసుక తయారీ ఫిల్టర్ లు రోజురోజుకు పెరుగుతున్నాయి. కుచ్చర్ కల్, చెన్నవెళ్ళి గ్రామాల మద్యన బారీ ఎత్తున మట్టిని డంపుచేసీ, ఫిల్టర్ చేసి రోజుకు పదులసంఖ్యలో టిప్పర్లలలో హైదరాబాద్ కు ఇసుకను తరలిస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోరు. పగలు రాత్రి తేడాలేకుండా ఇసుక తయారీ అక్రమ రావాణ జరుగుతూనే ఉంటుంది. గ్రామస్తులు బుధవారం రోజున చెన్నవెళ్ళి, కుచ్చర్ కల్ శివారు మద్యన బారీ ఇసుక డంపును గుర్తించి రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో తహశీల్దార్ రాధాకృష్ణ ఇసుక డంపును సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలిస్తామని తెలిపారు. తహశీల్దార్ రాధాకృష్ణ ను వివరణ కోరగా అక్రమ ఇసుక ఫిల్టర్ పై, ఇసుక రవాణా ను చేసే వాళ్ళ కు జరిమానాలు విధిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు పంపిస్తున్నామని, కానీ లబ్ధిదారులను తీసుకొని వెళ్ళమని చెప్పినా నిర్లక్ష్యం చెయ్యడం వల్ల, రాత్రి సమయంలో కాపాలా చేయడం కష్టంగా మారిందని, లబ్ధిదారులు ఇంటివరకు తెచ్చి పోయాలి అన్న చందంగా వ్యవహరిస్తున్నారని



అన్నారు. అక్రమ ఇసుక తయారీ ఫిల్టర్ లను సీజ్ చేసినా, రావాణ చేసే వహనాలను పట్టుకున్న అధికార పార్టీ నాయకులే అది మన బండే లేక మన ఫిల్టర్ అని ఫోన్లలో తీవ్రవత్తిడికి గురి చేస్తుండటం అధికారులకు పెద్ద తల నొప్పి గా మారిందని అధికారులు బహిరంగంగా నే చర్చ జరుగుతుంది.

## కార్తీక దీపాల కాంతులలో శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం

**మల్దకల్, నవంబర్ 5 (జనంసాక్షి):** ఆది శిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పవిత్ర కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీకదీప కాంతులతో వెలిగిపోయింది.అలాగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.కొండపల్లి గ్రామానికి చెందిన ఎం నరసింహులు దంపతులు కళ్యాణం జరిపించారు.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారికి వెండి వితరణ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో దేవత మూర్తులకు వెండి తొడుగులు చేయించడానికిగాను 108 కిలోల వెండి సేకరణలో శనివారం మల్దకల్ గ్రామానికి చెందిన మడ్డి బాయ్ నరసింహులు సోమేశ్వరమ్మ కుమారులు తిరుమలేష్ గౌడ్ వీరేష్ గౌడ్ 500 గ్రాముల వెండిని ఈవో సత్య చంద్రారెడ్డి అర్చకులకు అందజేశారు. అనంతరం పూజలు నిర్వహి0చి వెండిని స్వీకరించారు.దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం నుండి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా పలువురు అన్నదానంలో



పాల్గొన్నారు. దేవాలయం సందర్శించిన న్యాయ మూర్తి మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గద్వాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల వెంకట హైమా పూజిత దంపతుల సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ నిర్వాహకులు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రం బహుకరించారు.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు మధుసూదనాచారి, భీమసేనరావు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ అంబులెన్స్ ప్రైవేటు సేవలు

- క్షతగాత్రులను ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తున్న అంబులెన్స్ డ్రైవర్
- కొండాపూర్ ప్రభుత్వ డాక్టర్ అంబులెన్స్ డ్రైవర్ నిర్వాకం
- డ్రైవర్ ప్రైవేటు ఆసుపత్రితో కుమ్మక్కు
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు



**కొండాపూర్ నవంబర్, 05 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ప్రభుత్వ అంబులెన్స్ లో ప్రైవేటు ఆస్పత్రులకు తరలిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి అంబులెన్స్ డ్రైవర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు.రాష్ట్ర ప్రజల కోసం అత్యవసర సమయంలో ప్రమాదవశాత్తు ఏదైనా జరిగినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం 108 ఫోన్ చేస్తే అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని నేరుగా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోపోవలసి ఉంటుంది. దీనికి విరుద్ధంగా కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అంబులెన్స్ మాత్రం ఎక్కడ ప్రమాదం జరిగిన, ఎలాంటి ఇతర ఇబ్బంది సమస్యలు ఉన్న నేరుగా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లకుండా గత మూడు నాలుగు నెలల నుండి సంగారెడ్డి చౌరస్తా పక్కన ఉన్న వెల్ నేస్ ఆసుపత్రికి తరలిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రితో కొండాపూర్ ప్రభుత్వ వైద్యాధికారి, అంబులెన్స్ డ్రైవర్ ప్రైవేటు ఆసుపత్రితో కుమ్మకై ముడుపులకు,కమిషన్లుకు కక్కుర్తి పడి ఈ వ్యాపారం చేస్తున్నారా? ఈ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రైవేటు ఆసుపత్రి మధ్యలో ఉన్న అంతర్యం ఏమిటి? నిన్నటికి నిన్న సోమవారం మధ్యాహ్నం కొండాపూర్ మండల పరిధిలోని అలియబాద్, తోగర్ పల్లి మధ్యలో ఓ కారు, మోటార్ సైకిల్ ‘ఢీ’ కొనగాద్విచక్ర వాహనం ఢీకొనగా స్థానికులు 108 కి ఫోన్ చేయగా వచ్చిన కొండాపూర్ అంబులెన్స్ కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి లేదా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లాల్సింది పోయి సంగారెడ్డి లో ఉన్న ప్రైవేట్ వెల్నేస్ హాస్పిటల్ కు తరలించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న మండల వైద్యాధికారిపై అలాగే అంబులెన్స్ డ్రైవర్ పై జిల్లా సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆరో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి టౌన్ నవంబర్ 5 (జనంసాక్షి):** సంగారెడ్డి బై పాస్ రోడ్డులో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రజలకు మంచి నీరు అందించాలని సేవ దృక్పధం తో నీరు అందించాలని తెలిపిన జగ్గారెడ్డి ఇట్టి కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, ప్లాంట్ నిర్వాహకులు మాల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతం



**చేర్యాల నవంబర్ 05 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, అష్టలక్ష్మి పూజా కార్యక్రమంలో విశేషమైన భక్తజనం మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకొని సామూహిక కుంకుమార్చన,కలశ స్థాపన, గణపతి పూజ, శ్రీ రమాసమేతా సత్యనారాయణ స్వామి వ్రతం, నవ విధాభిషేకం, నవగ్రహ పూజలు, అష్టదిక్పాలక పూజలు, పంచలోకపాలక పూజలు, వేదమంత్రోచ్ఛరణాల మధ్య దేశపతి రామచద్రం శర్మ ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 41 మంది జంటలు పాల్గొన్నాయి.ఈ సందర్బంగా ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ... సమాజంలో సత్యనిష్ట నెలకొనాలని సత్యనారాయణస్వామి సామూహిక వ్రతం చేపట్టినట్లు తెలిపారు. వేద మంత్రోచ్ఛణల మధ్య సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, శ్రీ తులసి దామోదర కళ్యాణం తోపాటు సహస్ర దీపోత్సవం నిర్వహించగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజ కార్యక్రమాలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్ద ప్రసాదలతో పాటు అన్న ప్రసాదం అందజేశారు.

# వైభవంగా రామాలయంలో కార్తీక సత్యనారాయణ స్వామి వ్రతాలు

- 36 మంది దంపతులచే కార్తీక వ్రతాలు,
- 825 మంది భక్తులకు అన్నప్రసాద పంపిణీ



**నాగర్ కర్నూల్, నవంబర్ 5(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా బుధవారంనాడు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు 36 మంది దంపతులతో సామూహికంగా భక్తులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వ్రతాలు చేయడంతో భక్తులకు కోరిన కోరికలు మరియు వారికి దారిద్ర్యం తొలగి, అష్ట ఐశ్వర్యాలు సిరి సంపదలు సిద్ధస్తాయని, విశేషంగా పుణ్య ఫలితం భక్తులకు అందుతుందని రామాలయం ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అన్నారు. ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి రోజు వ్రతాలు నిర్వహిస్తున్నారని, విశేష అభిషేకం, శివభిషేకపూజలు నిర్వహించారు. భగవంతుని అనుగ్రహం సూక్ష్మ మార్గంలో పొందుటకు, దోష నివారణ జరుగుటకు తమకు తోచిన విధంగా తమ శక్త్యానుసారం ,పూజలు, వ్రతాలు నిర్వహించడంతో భగవంతుని ప్రసన్నం చేసుకొని వారి ఆపదలు తొలగి, కోరికలు నెరవేర్చే విధంగా స్వామి అనుగ్రహిస్తాడనీ ఆయన తెలిపారు.ఆలయ ఆవరణలోని శివాలయంలోపరమశివునికి భక్తులు అభిషేక పూజలు, ఎండబెట్ల గ్రామంలోని భీమవరం శివాలయంలో భక్తులు అభిషేక పూజలు చేశారు. రామాలయంలో కార్తిక దీపారాధన, ఆకాశ దీపోత్సవం భక్తిశ్రద్ధలతో చేశారు. నిత్య విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు,సాయి భక్తులు స్వామి వారిని కీర్తిస్తూ కీర్తనలు భజనలు చేశారు. భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలలో 825మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ సభ్యులు కందడై జయలక్ష్మి, కందడై శ్రీనివాస చార్యులు, కరుణశ్రీ, అర్థం రవీందర్, టి.మల్లేష్, రమాదేవి, రత్నమాల, శారద, నారాయణ, శివ, పుల్లయ్య, మన్యపు రెడ్డి, బాలస్వామి, చారి, నరసింహ గౌడ్, రాజు, గొల్లరాములు సాయిభక్తులు, నిత్య విష్ణు సహస్ర పారాయణం కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కొల్చారం మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మెదక్, నవంబర్ 5(జనంసాక్షి):** కౌడిపల్లి 132/33 కెవిఎ విద్యుత్ సబ్స్టేషన్లో గురువారం మరమత్తు పనుల కారణంగా కొంచారం మండలంలో గురువారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని కొల్చారం మండల విద్యుత్ ఏఈ హైమద్ అలీ తెలిపారు. గురువారం ఉదయం 11:00 గంటలకు నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. కౌడిపల్లి సబ్స్టేషన్లో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా కొల్చారం, కౌడిపల్లి మండలాలలో సప్లై ఉండదని అందుకు రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- ఉరుకొండ ఎస్సై కృష్ణ దేవ



**ఉర్కొండ నవంబర్ 05, (జనంసాక్షి):** వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ సూచించారు. మండల కేంద్రంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దన్నారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతున్నదన్నారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి నిబంధనలు పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ,వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ పరిశీలించిన పంచాయతీ రాజ్

– ఏఈ దివ్య

**చారకొండ, నవంబర్ 5 (జనంసాక్షి):** మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు డ్రైనేజీలు బాగా దెబ్బతిన్నాయి. భారీ వర్దభారీ వరద కావడంతో కావడంతో వరద నష్టం పై వరద నష్టం పై అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాలతో వెంటనే స్పందించిన పంచాయతీరాజ్ ఏఈ దెబ్బతిన్న రోడ్లను డ్రైనేజీలను పరిశీలించారు. డ్రైనేజీ మరమ్మతులకు ఆరు లక్షలు,రోడ్లు బాగు కోసం ఐదు లక్షల రూపాయలు కలిపి అంచనా రూపొందించి నివేదికను పంపినారు. ఈ కార్యక్రమంలో తుర్కలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్, సహదేవ్, బొడ్డు దశరథం,ఎండి నజీర్, కారింగ్ కృష్ణయ్య,జగన్ మహారాజ్ తదితరులు ఉన్నారు.



## ఒక్క సీసీ కెమెరా 100 కానిస్టేబుల్‌తో సమానం: ఎస్సై హిమబిందు



**శ్రీరంగాపూర్ నవంబర్ 5 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లె గ్రామంలో గ్రామ ప్రజలతో ఎస్సై హిమబిందు ఏఎస్ఐ మన్యపు రెడ్డి, గ్రామ పోలీసు అధికారి శివరా ములు, కలసి సీసీ కెమెరాలు గురించి సైబర్ నేరాలపై కూడా ప్రజలకు అవగాహన లో ఎస్సై హిమబిందు మాట్లాడుతూ గ్రామంలో సిసి కెమెరాలు ఉండ టం వల్ల గొడవలు దొంగతనాలు అరికట్టడంలో అసాంఘిక కార్యక్ర మాలకు తగ్గి నేరస్తులు పట్టుకోవడానికి సహా పడతాయని, సీసీ కెమె రాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి .కాబట్టి గ్రామంలో సిసి కెమెరా ఏర్పా టు చేయుటకు అందరు ముఖ్యమైన సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ ప్రజలకు ఎస్సై హిమ బిందు తెలియజేశారు.

# త్రాగునీటి చెరువులను విషతుల్యం చేస్తున్న దుర్మార్గం

- మేము బ్రతికేదేట్ల దూర్వసనతో ఉండలేక తీవ్ర ఇబ్బందులు
- పరిశ్రమ ఎదుట ప్రజల నిరసన

**శివ్వంపేట నవంబర్ 5 (జనంసాక్షి) :** పేరుకు సుగుణ పౌల్ట్రీ ప్రైవేట్ పరిశ్రమ అని ఉంటుంది కానీ దానితో చుట్టుపక్కల ప్రాంతాలే కాకుండా వేస్టేజ్ పొట్టు ఎక్కడపడితే అక్కడ పారా వేయడం ద్వారా పోతులబోగూడ, కొంతాన్ పల్లి గ్రామాల ప్రజలు కక్కలేక మింగలేక బతుకు జీవుడా అని జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే శివ్వంపేట మండలం పోతులబోగూడ గ్రామ పరిధిలో ఉన్న సుగుణ పౌల్ట్రీ ఫార్మ్ నుండి వెలువడుతున్న కోడి వ్యర్థాల ఎరువును కొంతకాలంగా కొంతన్‌పల్లి గ్రామ చెరువుకు సమీపంలో వేయడం జరుగుతోంది. దీని ద్వారా పోతులబోగూడ, కొంతన్‌పల్లి గ్రామ ప్రజలు, రైతులు, అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొంతన్‌పల్లిలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ వ్యర్థ ఎరువు వలన నీటి కాలుష్యం కలగడమే కాకుండా దుర్వాసన వ్యాపించడం వల్ల ఇరు గ్రామల ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోంది. పాఠశాలకు నడుచుకుంటూ వచ్చే విద్యార్థులు ప్రతిరోజూ ఆ దుర్వాసనతో బాధపడుతున్నారు. గతంలో పలుమార్లు సుగుణ ఫిడ్ మిల్ యాజమాన్యం కు, పౌల్ట్రీ సిబ్బందికి తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి దిద్దుబాటు చర్యలు తీసుకోలేదు. కొద్దిరోజుల క్రితం పొల్యూషన్ ఆఫీసర్లు కూడా వచ్చి శాంపిల్స్ తీసుకోవడం జరిగిందనీ గ్రామస్తులు తెలిపారు. అయిన ఇంతవరకు కాలుష్య నియంత్రణ ఆఫీసర్ నుండి ఎటువంటి స్పందన రాలేదన్నారు. దీంతో విసుగు చెందిన పోతులబోగూడ గ్రామస్తులు సుమారు 200 మంది వరకు బుధవారం సుగుణ ఫుడ్ మిల్ పరిశ్రమ వద్దకు చేరుకుని యజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ ఈ విషయంలో ఇక ఉపేశిక్షిస్తే మంచిది కాదని, తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి, సుగుణ పౌల్ట్రీ యజమాన్యంపై తగిన చర్యలు తీసుకొని, ఎరువును చెరువుల వద్ద వేయకుండా నిరోధించాలనీ, ప్రజల ఆరోగ్య రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని రెండు గ్రామల ప్రజలు కోరుతున్నారు.



## చేర్యాల మున్సిపాలిటీలో శునకాల స్వైరవిహారం

### కుక్కల బడద నివారణకు చర్యలేవి..?



**చేర్యాల నవంబర్ 05 (జనంసాక్షి) :** చేర్యాల మున్సిపాలిటీలో కుక్కల బెడద రోజు రోజుకు ఎక్కువ అవుతూ కుక్కకాటు గురి అవుతున్నారు.గత నెలలో 81 మంది కుక్కకాటు బాధితులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందినట్టు రికార్డులో నమోదుకావడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమేనని ప్రజలు మండిపడుతుతున్నారు. ఏ వార్డుకు వెళ్లినా పదుల సంఖ్యలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. అధికారులు కార్యాలయంలో ఉంటే ప్రజల బాధలు ఎలా తెలుస్తాయి. వారి వార్డులలో తిరిగితే ప్రజల సమస్యలు తెలుస్తాయని వార్డు ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలో కుక్కల బెడద లేకుండా చేయాలని లేని పక్షంలో ప్రజలకు జరగబోయే ప్రమాదాలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుకోసం చేర్యాల కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**చేర్యాల నవంబర్ 05 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకోసం చేర్యాల కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. బుధవారం డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పిలుపు మేరకు ఐనాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సిద్దిపేట డిసిసి ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ గౌడ్, కొమురవెల్లి మాజీ డైరెక్టర్ వజ్రోజు శంకరాచారి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోరబండ డివిజన్ ప్రచారంలో భాగంగా కొమురవెల్లి మల్లన్న స్వామి ప్రసాదాన్ని నవీన్ యాదవ్ కు అందజేసి, స్వామి వారి కండువాకప్పి మల్లన్న స్వామి ఆశీర్వాదంతో 50 వేల మెజార్టీతో గెలుస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల, కొమురవెల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో కార్తీక దీపోత్సవం



**సంగారెడ్డి, నవంబర్ 05(జనంసాక్షి):** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని సదాశివపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం నిర్వహించారు.
1983-84 లో చదువుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థుల మిత్రబృందం కుటుంబాలతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బసవరాజ్ స్వామి మహా శివునికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులందరూ కలిసి దీపం జ్యోతులను భక్తితో పరమ శివుడిని స్మరిస్తూ వెలిగించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో బృందం అధ్యక్షుడు గంట శివయ్య, సంగమేశ్వర్, శివకుమార్, వెంకట రావు ,ప్రమోద్ పటేల్ , శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మాచారి, భక్తులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సాయం

### రూ.13000 సరుకులు అందచేత



**చేర్యాల నవంబర్ 05 (జనంసాక్షి) :** చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంగలి తిరుపతి రమ దంపతుల కుమార్తె వివాహం ఈ నెల 7వ తేదీన జరగనుంది. వివాహం పేద కుటుంబంలో జరగనుందని విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ బుధవారం ఆకునూరు గ్రామంలో వారి ఇంటికి 13000 రూపాయల విలువ గల పెళ్లి కి ఉపయోగపడే వస్తువులు, 50 కిలోల బియ్యం, ఇతరత్రా వస్తువులు అందచేశారు.ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థకు అమ్మాయి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు అయిత సంపత్, నీల శివకుమార్, రామ్ లక్ష్మణ్, గ్రామస్థులు ఎండి. అక్బర్, బీ ఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు గోనెపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



**సంగారెడ్డి, నవంబర్ 05(జనంసాక్షి):** సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి ఆదర్శనగర్ కాలనిలోని బంగారు మైసమ్మ ఆలయ ప్రాంగణంలో కమిటీ ఆధ్వర్యంలో కార్తిక పూర్ణిమ సందర్భంగా దీపారాధన కార్యక్రమం నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో భక్తి శ్రద్దలతో దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, కిష్టారెడ్డి, శ్రీకాంత్, రాజిరెడ్డి, లోహిత్, బద్రి, సురేష్, మురళి, కాంతయ్య, కిరణ్ కుమార్,మాణిక్యం, మహిళ సభ్యులు సంధ్య, శ్రీజ, కీర్తి, శృతి, వెంకటేశ్వర, విమల,శ్రీలత,పద్మ పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో కార్తీక శోభ



**పాపన్నపేట, నవంబర్ 5 (జనంసాక్షి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ క్షేత్రంలో బుధవారం కార్తీక శోభ సంతరించుకుంది. సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు రాజగోపురం పరిసర ప్రాంతాలలో మట్టి ప్రమిదల్లో దీపాలను వెలిగించారు. రాజగోపురంలో ఉత్సవ విగ్రహానికి అమ్మవారికి ప్రత్యేక పూజలు కొనసాగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పలు మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని వైభవంగా వనదుర్గమ్మ పల్లకీసేవా నిర్వహించారు. పౌర్ణమి వేళ .. మట్టి ప్రమిదల దీపాల వెలుగులతో ఏడుపాయల్లో కార్తీక శోభ సంతరించుకుంది.ఈ దీపోత్సవ కార్యక్రమానికి ఆలయ ఈవో చంద్రశేఖర్,సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలు

వెల్దండ ఎస్సై - కురుమూర్తి



**వెల్దండ నవంబర్ 05 (జనంసాక్షి) :** గౌరవ తెలంగాణ రాష్ట్ర డిజిపి సార్ గారి ఆదేశాల మేరకు జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో రోడ్డు భద్రతలో భాగంగా వెల్దండ మండలంలో శ్రీశైలం ప్రధాన రహదారిపై ఉన్న రాఘాయిపల్లి, పెద్దాపూర్, వెల్దండ మరియు కొట్ర గ్రామాలలోని పెద్ద మనుషులు, విశ్రాంత ఉద్యోగులు , యువకులు మరియు స్త్రీలతో విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ లను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు వెల్దండ పోలీస్ స్టేషన్ నందు వెల్దండ మరియు కుట్ర గ్రామాలలో కొత్తగా ఏర్పాటు చేసిన విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులను పిలిపించి వారికి ఈ కమిటీల యొక్క ప్రాధాన్యత మరియు వారు నిర్వహించవలసిన విధుల గురించి స్పష్టతను ఇవ్వడం జరిగింది.

కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశాలు

1. ప్రజలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం
2. రోడ్డు ప్రమాదాల సమయంలో పోలీస్ శాఖతో సమన్వయం చేయడం.
3. రహదారుల నాణ్యత, మరమ్మత్తులు, ప్రమాదాలు జరిగే ప్రాంతాల సంబంధించిన సమాచారాన్ని అందించడం.

## చేర్యాలలో ఉచిత ఎముకల చర్మవ్యాధుల వైద్య శిబిరం



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 05 :** మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో చేర్యాల మండల కేంద్రంలో వెంకటసాయి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వారు బుధవారం వైద్యులు సీహెచ్ శ్రీనివాస్– దీపాంజలి ఆధ్వర్యంలో ఉచిత ఎముకల, చర్మ తదితర వైద్య శిబిరం నిర్వహించగా విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి చేర్యాల ప్రాంత ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ మేరకు వైద్యులు యం. శ్రీనివాస్ ఎంబిబిఎస్ ఎమ్మెస్ ఆర్తో, వైద్యులు ఎల్ సుష్మిత ఎంబిబిఎస్,ఎండి, డివిఎల్ చర్మవైద్య నిపుణులు బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో భాగంగా రూ, 3500 వందల బియండి టెస్ట్ తో పాటు, షుగర్, బిపి టెస్టులు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ సుమారు 328 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించిన్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి ముందస్తుగా తగు జాగ్రత్తల గురించి వైద్యులు అవగాహన కల్పించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వెంకటసాయి హాస్పటలో సిబ్బంది పాల్గొన్నారు.



## కోయిల్‌దిన్నే రహదారి అధ్వానం

### నూతన రోడ్డును నిర్మించాలని కోరిన శేఖర్
### కిందపడితే ఆసుపత్రిలో చేరాల్సిందే?

**మానవపాడు, నవంబర్ 05 (జనంసాక్షి) :** అలంపూర్ నియోజకవర్గంలోని కోయిల్ దీన్నే ప్రధాన రహదారి గుంతలతో నిండి అద్వానంగా మారిందని కోయిల్దిన్నె గ్రామానికి చెందిన పి శేఖర్ బుధవారం అన్నారు. ఈ మార్గంలో నిత్యం వాహనాదారుల రాకపోకలు అధికంగా ఉన్నప్పటికీ, రహదారిలో ఏర్పడిన గుంతల కారణంగా కింద పడి ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారని ఆయన అన్నారు. చిన్నపాటి వర్షం కురిసిన వాహనదారులు కిందపడిన సంఘటనలు ఎక్కువ చోటు చేసుకున్నాయని పి శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఇట్టి విషయమును గ్రామానికి ప్రధాన రహదారి నూతనంగా నిర్మించాలని అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన ప్రయోజనం లేకపోయిందని ఆయన తమ బాధను వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో నాయకులకు తగిన బుద్ధి చూపుతామని అయన అన్నారు. ఈ విషయాన్ని వెంటనే జిల్లా కలెక్టర్, ఏ ఈ,డి ఈ,స్పందించి మరమ్మతులు పూర్తి చేస్తేనే కోయిల్ దీన్నే రోడ్డు యాక్సిడెంట్ లు జరగకుండా ఉంటావని కోయిల్ దీన్నే శేఖర్ అన్నారు. గుంతలకు పూర్తి స్థాయిలో వెంబడి వేస్తే బాగుంటుందని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు అన్నారు.



## చాకరిమెట్లలో కార్తీక పూజలు



**శివ్వంపేట నవంబర్ 5 జనంసాక్షి :** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామివారి దేవాలయంలో బుధవారం వేల సంఖ్యలో భక్తులు దంపతుల వారీగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు ఆచరించి, ఆంజనేయ స్వామి వారికి మన్యుసూక్త అభిషేకములు చేపట్టారు. వందల సంఖ్యలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆంజనేయశర్మ, దేవాదత్తు శర్మ దేవిశ్రీ ప్రసాద్ శర్మ, సిబ్బంది తో పాటుగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళ్లు నొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య




**వీపనగండ్ల, నవంబర్ 6 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామానికి చెందిన మంగ దొడ్డి వెంకటేశ్వర్లు వ్యక్తికి రెండు సంవత్సరాల క్రితం కాలు గాయం సెప్టిక్ అవ్వడంతో నొప్పి భరించలేక గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయాణించినట్లుగా స్థానిక ఎస్సై కె.రాణ్ణి తెలిపారు.గుర్తించిన కుటుంబ సభ్యులు వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం చనిపోయినట్లు తెలిపారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మంత్రి పొన్నం మీటింగ్‌లో ఆర్టిఏ మెంబర్‌పల్లి సతీష్ రెడ్డి



**మానవపాడు, నవంబర్ 5 (జనం సాక్షి) :** హైదరాబాదు లో, బుధవారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్రంలో ఈ మధ్య జరుగుతున్న యాక్సిడెంట్ లపై 33 జిల్లాల మెంబర్స్ తో మీటింగ్ పెట్టడానికి ముఖ్య ఉద్దేశం గవర్నమెంట్ మరియు ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలు, రోడ్ సేఫ్టీ గురించి డిసెంబర్ నెల మొత్తం సమావేశాలు పెట్టి యాక్సిడెంట్ ల వల్ల జరిగే నష్టాల గురించి వివరించాలని అన్ని డిపార్ట్మెంట్ సమన్వయం చేసుకొని పని చేయాలని చెప్పడం జరిగింది అని జోగులాంబ గద్వాల జిల్లా ఆర్టిఏ మెంబర్ మానవపాడు మండలం నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లి సతీష్ రెడ్డి అన్నారు.

## గాధిర్యాల్‌లో కార్తిక పౌర్ణమి వేడుకలు



**మహమ్మదాబాద్,గండీడ్ నవంబర్ 5 జనంసాక్షి :** మహమ్మదాబాద్ గండీడ్ మండలంలోని వివిధ గ్రామాలలో కార్తిక పౌర్ణమి వేడుకల పురస్కరించుకొని ఈ సందర్భంగా,భక్తులతో ఆయా ఆలయాలలో పెద్దఎత్తున తరలివచ్చారు.ప్రత్యేకంగా గాధిర్యాల్ గ్రామంలో శివాయ ఆలయంలో భక్తులు స్వామివారికి దీపారాధనలతో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి.. గౌరీ నోములు ఆచరించిన మహిళలు

### ఆలయాల్లో సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 5(జనంసాక్షి):**

జిల్లావ్యాప్తంగా బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో మహిళలు దీపారాధన చేశారు.అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమావాస్య నోములు లేని మహిళలు, కార్తీక పౌర్ణమి సందర్భంగా కేదారేశ్వర,గౌరీ నోములు నోచుకొన్నారు.బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నోములు, వ్రతాలు జరుపుకున్నారు.ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేశారు.

**ఉమామహేశ్వర క్షేత్రంలో :**

కార్తీకపౌర్ణమి సందర్భంగా అచ్చంపేట శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో దర్శనానికి భక్తులు పోటెత్తారు.తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు.

**కొల్లాపూర్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గం లోని సోమశిల శైవక్షేత్రంలో భక్తులు చేత శివనామస్మరణంతో శివాలయం మారుమోగింది.తెల్లవారుజాము నుండే అలయానికి చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి,భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేశారు.



**కల్వకుర్తిలో :** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలాయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.తెల్లవారుజాము నుంచి భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు చేశారు.

**నాగర్ కర్నూల్ పట్టణంలో :** నాగర్ కర్నూల్ పట్టణంలో రాంనగర్ కాలనీలోని శ్రీ సీతారామస్వామి దేవాలయంలో బ్రాహ్మణ పూజారి,వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముడు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ ఆద్వర్యంలో శ్రీ రామా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.అనంతరం తీర్థ అన్న ప్రసాద వితరణ చేశారు.సాయంకాలం జ్వాల తోరణం నిర్వహించారు.

**పాలెంలో.. :** బిజినపల్లి మండల పరిధిలోని పాలెం లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా 240 మంది కుటుంబాలు సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు.అనంతరం బ్రాహ్మణుల చేత తీర్థప్రసాదాల వితరణ చేశారు.అనంతరం బాలాజీ అన్నదాన సత్రం లో అన్నదాన దాతలచేత ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు.

